క్లుప్తంగా

## తల్లాడ వాసికి ఇండియన్ పోలీస్ మెడల్


సీఎం నుంచి మెడల్ స్వీకరిస్తున్న నరసింహారావు

తల్లాడ: తల్లాడ వాసి, హైదరాబాద్ మియాపూర్ ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్న పునాటి నరసింహారావు ఇండియన్ పోలీస్ మెడల్ స్వీకరించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఆయన గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మెడల్ స్వీకరించారు. 1995 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన నరసింహారావు గతంలోనూ పలు అవార్డులకు ఎంపికయ్యారు. తల్లాడ మండలంలోని మల్లవరం ఆయన స్వగ్రామం కాగా, వారి కుటుంబం తల్లాడలో స్థిర పడింది.

## సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు


కల్లూరురూరల్: సీఎం సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

తల్లాడ/కల్లూరురూరల్: వైరాలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు తల్లాడ, కల్లూరు మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, రైతులు భారీ స్థాయిలో తరలి వెళ్లాయి. వారంతా ఆటోల్లో, బైక్‌లు, కార్లు, వ్యాన్లలో ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమాలల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజచౌదరి, నాయకులు ఉన్నారు.

## మర్రి వెంకయ్య సంస్మరణ సభ

బోనకల్: మండలంలోని ఆళ్లపాడులో మర్రి వెంకయ్య సంస్మరణ సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి, స్తూపానికి సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించి.. ఆయన సేవలను కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు ఆనందరావు, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## కేసు నమోదు

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురంలో భూ వివాదాన్ని దృష్టిలో ఉంచుకుని పాశం సైదులుపై అదే గ్రామానికి చెందిన సతీష్ అసభ్య పదజాలంతో దూషించి, దాడి చేశాడు. ఈ విషయమై సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సతీష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

## సాయినాధుడికి ప్రత్యేక పూజలు


సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఎర్రుపాలెం: మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో సాయిబాబాకి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అర్చకులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా పూజలు చేసి, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులు బాబాని దర్శించుకుని, సాయి గీతాలను ఆలపించారు. మండలకేంద్రంలోని ఆలయంలో భక్తులు శీమకుర్తి ప్రతాప్, కొప్పర్తి నాగిరెడ్డి, ఉమ్మా వెంకటప్పారెడ్డిలు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాలాభిషేకం


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు

కల్లూరురూరల్: ఖమ్మంజిల్లా సీతారామప్రాజెక్టు నీటి ద్వారా సస్యమలం చేయటంతో పాటు రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి లింగాలకు చెందిన కాంగ్రెస్ నాయకుడు మద్దినేని లోకేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులు గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యంబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అన్ని మండలాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాల ఎదుట అధికారులు, ఉపాధ్యాయులు జెండా ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు.. దేశనాయకుల వేషధారణలో అలరించారు.

- సాక్షి నెట్‌వర్క్


వైరా: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, నాయకులు, ఉద్యోగులు


సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద 100 అడుగుల జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాగమయి


సత్తుపల్లిరూరల్: గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కమాండెంట్ పీజేపీసీ చటర్జీ


సత్తుపల్లిటౌన్: నీటిపారుదల శాఖ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు


మధిర : కోర్టులో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న జడ్జి కార్తీక్‌రెడ్డి


కల్లూరురూరల్: తహసీల్‌లో.. తహసీల్దార్ పులి సాంబశివరావు..


తల్లాడ: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ రవికుమార్


సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి కోర్టులో జెండా ఆవిష్కరణలో ఆరో అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్


ఎర్రుపాలెం: తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్వీ అకాడమీ విద్యార్థులు


కల్లూరు: జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ రాజేందర్


బోనకల్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ పున్నం చందర్


వైరారూరల్: మండల పరిషత్ కార్యాలయంలో..


ఏన్కూరు: పోలీస్‌స్టేషన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై రవి


ఏన్కూరు: నృత్యం చేస్తున్న విద్యార్థులు


ముదిగొండ: యడవల్లి పాఠశాలలో..


ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నరేష్...


మధిర : జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ రాంబాబు, ఉద్యోగులు


కొణిజర్ల: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేకాధికారి రమేష్‌రెడ్డి


చింతకాని: తహసీల్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ అనంతరాజు


వైరా: న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో.. జెండా ఆవిష్కరిస్తున్న మురళీకృష్ణ


ఎర్రుపాలెం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఉషాశారద


పెనుబల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ గంటా ప్రతాప్

## విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రదానం


విద్యార్థినులకు చెక్కులు అందజేసిన హెచ్‌ఎం, దాతలు

పెనుబల్లి: మండలంలోని కుప్పెనకుంట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆరుగురు విద్యార్థులకు రూ.10 వేల చొప్పున ఉపకార వేతనాలు అందజేశారు. జంగా పుల్లమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు జంగా వెంకటరెడ్డి పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జయంతి, అశ్విని, కృష్ణచైతన్య, హర్షిత, ఉమ, పూజిత, రఘు ఒక్కొక్కరికి రూ.10 వేల చెక్కులను పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. వీరికి ఉన్నత చదువులు పూర్తి అయ్యేంత వరకు ప్రతి ఏడాది అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో అప్పారావు, మాధవరెడ్డి, రమేష్, సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం


రామకృష్ణాపురంలో విద్యార్థులకు జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేస్తున్న సురేష్

చింతకాని: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని హెచ్‌ఎం కృష్ణారావు తెలిపారు. గురువారం మండలంలోని రామకృష్ణాపురం ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు శెట్టి మనోహర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శెట్టి శ్రీకాంత్, సతీష్.. జ్ఞాపికలు, నగదు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు అంజయ్య, సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం శ్రీదాసరి వీరారెడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం వాగ్దేవి పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రూ.10వేల విలువైన ప్రోత్సాహక బహుమతులు అందించారు. సంఘం అధ్యక్షుడు ఎం.రామ్మోహన్ రెడ్డి, కోశాధికారి బాల నాగేశ్వరరావులు పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, 6 నుంచి 9వ తరగతి వరకు అత్యధిక హాజరు శాతం కలిగిన విద్యార్థులకు రూ.10వేలు విలువగల ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.జయరాజు, పూర్వ విద్యార్థులు ఎం.విజయ్ మహదేవ్, ఎం.శ్రీధర్, పద్మారెడ్డి, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

తనికెళ్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు..


విద్యార్థికి మెమెంటో అందిస్తున్న దృశ్యం

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం అబ్రహం ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పూర్వ విద్యార్థులు, దాతలు రామలింగేశ్వర, రాధాకృష్ణ, యాస వెంకటేశ్వరరావు, పసుమర్తి శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, మెమెంటోలను అందజేశారు.

## స్కాలర్‌షిప్‌లు పంపిణీ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ హైస్కూల్‌లో మెరిట్ సాధిస్తున్న విద్యార్థులకు యనమాల కార్తీక్, ఎస్.అక్షయ, ఐ.హాసిని, కె.కీర్తి, కె.భవన, ఐ.ప్రవల్లికలకు రూ.24వేల విలువైన స్కాలర్‌షిప్‌లను సత్తుపల్లి కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జోత్స్న అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వీర్ల సరోజిని, సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఛాంద్‌పాషా, రామకృష్ణ, ఉపాధ్యాయులు కృష్ణారావు, సత్యనారాయణరెడ్డి, పద్మావతి, ఇందిర, పద్మజ, యుగంధర్, హరిలాల్, కంభంపాటి వెంకటేష్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు


పెనుబల్లి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి/తల్లాడ: సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను పనుబల్లి, తల్లాడ మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పెనుబల్లిలో ఆ పార్టీ నాయకుడు కోటగిరి సుధాకర్‌రావు ఇంటి వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అదే విధంగా తల్లాడలోని నారాయణపురంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రెడ్డెం మోహన్‌రెడ్డి కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ లక్ష్మణరావు, అశోక్‌కుమార్, ప్రసాద్, గిరిజాపతిరావు, సుధాకర్‌రావు, వినీల్, రవి, మాజీ సర్పంచ్ తావు, పుల్లయ్య, శ్రీనివాసరావు, మండల కార్యదర్శి డి.వెంకట్‌లాల్, దాసురావు, ఈసూబ్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ


పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పుట్టిన రోజు వేడుకలను సత్తుపల్లిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయం పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ చైర్మన్ మహేష్ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనీల్, ఛాంద్‌పాషా, కృష్ణారావు, ఆనందరావు, రఫీ, అంకమరాజు, నర్సింహారావు, అబ్దుల్లా, పవన్, శ్రీను, వేణు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రూ.25వేల విరాళం

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లి ఉన్నత పాఠశాలకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాల నాగేశ్వరరావు రూ.25వేలు విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా బాల నాగేశ్వరరావుకు పాఠశపాల తరపున విద్యార్థులు, గ్రామస్తులు, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మన్మధరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రమేష్ రూ.5వేలను పాఠశాల హెచ్‌ఎం నక్కా రాజేశ్వరరావుకు అందించారు. అనంతరం పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబు, సత్యనారాయణ, మురళీమోహన్, మాధవరావు, సుజాత, రమాకుమారి, రమాదేవి, శేషాచార్యులు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, ఏపీసీ చైర్మన్, గ్రామస్తులు పాల్గొన్నారు.


రూ.25వేలు నగదు అందిస్తున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు

## అక్రమ అరెస్టు సరికాదు..


పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

ఏన్కూరు: ఆశా వర్కర్లను మహిళలని చూడకుండా అక్రమంగా ఐదుగంటల పాటు అరెస్టు చేసి ఏన్కూరు పోలీస్‌స్టేషన్‌లో ఉంచటం దుర్మార్గమని సీఐటీయూ మండల కార్యదర్శి రాములు కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఆశవర్కర్లు గురువారం ధర్నా నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, లెనిన్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు రూ.లక్ష చెక్కు అందజేత


విద్యార్థినులకు చెక్కు అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు

ముదిగొండ: నిరుపేద కుటుంబానికి చెందిన అక్కాచెల్లెలకు హెల్పింగ్‌హ్యాండ్ ప్రతినిధులు రూ.లక్ష చెక్కు అందించారు. మండలంలోని న్యూలక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రామ జస్విత (4వ తరగతి), రామ జస్విత (2వ తరగతి) చదువుతున్నారు. వారు నిరుపేదలు కావడంతో ఉన్నత చదువులకై ఫౌండేషన్‌వారు ఈ నగదును అందించడం జరిగింది.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, తదితరులు

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యాన 300 మంది నిరుపేదలకు, హాస్టల్ విద్యార్థులకు గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ చేతుల మీదుగా దుప్పట్లు, టవల్స్, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, అభిరామ్, వర్షిణి, రోషన్‌గుప్తా, గంగిశెట్టి జగదీష్, సోమేశ్వరరావు, గుండు ఉమా, సత్తిబాబు, ప్రసాద్, శివకుమార్, ఆదినారాయణ, గోపాలరావు, నరేష్, శ్రీను, ప్రసాద్, మధు, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రావణ సందడి..

సత్తుపల్లిటౌన్: శ్రావణ శుక్రవారం పూజలను పురస్కరించుకొని సత్తుపల్లిలోని పూల, పండ్ల దుకాణాల వద్ద కొనుగోళ్లతో సందడిగా మారాయి. వీటి ధరలు అమాంతం పెరగడంతో ప్రజలు ముక్కున వేలేసుకొని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.